## సాదా బై నామ పై గ్రామ సభ

రొళ్ల డిసెంబర్20 ప్రభాతవార్త:


రైతులతో మాట్లాడుతున్న అధికారులు

మండల పరిధిలోని దొడ్డేరి గ్రామంలో సాదా బై నామ గ్రామ సభను శనివారం నిర్వహించారు. వీఆర్వో వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో సాదా బై నామ అర్జీలు ఇతర సమస్యలపై ప్రజలు అధికారులకు అందజేశారు ఈసందర్భంగా ఆర్ ఐ గిరీయప్ప మాట్లాడుతూ.. ఒక్క రూపాయి ఖర్చు కాకుండా జూన్ 2024వ తేదీ ముందు జరిగినటువంటి భూమి లావాదేవీలపై సమస్య ఉంటే ఈ గ్రామ సభ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సొంత ఆదాయాలపై ఒకరోజు శిక్షణ తరగతులు


శిక్షణ పొందిన అధికారుల దృశ్యం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, బ్రహ్మసముద్రం నందు గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలు అను అంశంపై ఒకరోజు మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అందరు పంచాయతీ కార్యదర్శులకు, విలేజ్ రెవెన్యూ అధికారులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మరియు విలేజ్ సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు మండల జీఎస్డబ్ల్యూఎస్ అధికారి సమీర్ ఖాన్ ఏఈ ఆర్డబ్ల్యూఎస్ సుబ్బరాయుడు పాల్గొనడం జరిగినది.

## కేటీఎస్ డిగ్రీ కళాశాలలో వ్యర్థాలతో వనరులు సృష్టించడం పై అవగాహన

రాయదుర్గం రూరల్ డిసెంబరు 20 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్

స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా శనివారం వరినరాల్లోనూ, నివాసాల్లోనూ ఉత్పన్నమయ్యే వ్యర్థాలను తిరిగి వనరులుగా సృష్టించుకోవడం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ, మన చుట్టూ పరిసరాల్లోనూ అదేవిధంగా మన నివాసాల్లోనూ అనేక విధాలుగా వ్యర్థ పదార్థాలు ఉత్పన్నమవుతున్నాయని వీటిని వనరులుగా మార్చు కోగలిగితే మనం సంపద సృష్టించిన వారమవుతామని అన్నారు. మన కళాశాలలో ముఖ్యంగా వృక్ష సంపద ఉన్నదని ఈ చెట్లనుంచి రాలుతున్న ఆకులను కంపోస్ట్ చేసి ఎరువుగా మార్చుతన్నామనీ, దీన్ని మరింతగా అభివృద్ధి చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని, దీన్ని మన ఉద్యానవనాల్లోని చెట్లకి అధికంగా ఉపయోగించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరము కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ మరియు అధ్యాపకుల నేతృత్వంలో విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల చెట్ల కింద ఆకులంటిని సేకరించి కంపోస్టు తయారీ ప్రదేశంలో చేరవేశారు. అలాగే కళాశాలలో చిత్తు కాగితాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె లక్ష్మీనారాయణ, పరీసా పిర్దోస్ , సునీల్ కన్నా, కిరణ్ జక్కల, బాలా నరసింహులు, బాబు, జి. సి. వి. ప్రసాద్, ఏ. యస్. విజయ్ కుమార్, పాలరాజు, ఎం లక్ష్మీనారాయణ, పాండురంగ, ఆంజనేయులు, హరి కుమార్, మల్లికార్జున, రఘు, కళాశాల స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డి.నారాయణ ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ జి కోదండరాములు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు 38 గోకులం షెడ్లు మంజూరు...!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త


పాడి రైతుకు కొలతలు చూపుతున్న టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయ

ధర్మవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు గాను పాడి రైతులకు 38 గోకుల షెడ్లు మంజూరైనట్లు ఏపీవో సుధాకర్ తెలిపారు. ఒక్కొక్క యూనిట్ కు రూ.2 లక్షలు, రైతు వాటా రూ 20,000 లతో ఆరు పశువులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా 10 30 పొడవు, వెడల్పుతో షెడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. పాడి రైతులు వీటిని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా మల్కాపురం గ్రామంలో పాడి రైతు బిల్లే ఈశ్వరయ్యకు మంజూరైన గోకులం షెడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ సాంకేతిక సహాయకుడు లక్ష్మీనారాయణ కొలతలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు చిట్రా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ-తంజీమే-ఏ-ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

కనేకల్, డిసెంబరు 20 ప్రభాతవార్త



ముస్లిం సోదరులు ర్యాలీ దృశ్యం

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆల్ ఇండియా తంజీమే-ఏ-ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో కనేకల్ పట్టణంలో శనివారం ముస్లిం మైనార్టీల నేతృత్వంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆందోళనను వ్యక్తం చేశారు. డిసెంబర్ 16న బీహార్ రాష్ట్ర రాజధాని పట్నాలో నిర్వహించిన బహిరంగ సభలో చోటుచేసుకున్న ఘటనను ఖండిస్తూ ఈ నిరసన చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆ రోజున బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఆయుష్ వైద్య డాక్టర్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సంప్రదాయం ప్రకారం హిజాబ్ ధరించి పాల్గొన్న మహిళా వైద్యురాలు ఆయేషా నుస్రత్ పర్వీన్ హిజాబ్/నకాబ్‌ను ముఖ్యమంత్రి లాగినట్లు ఆరోపణలు రావడం తీవ్ర ఆగ్రహానికి కారణమైందని నిరసనకారులు పేర్కొన్నారు. గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రవర్తన చేయడం మహిళల గౌరవానికి భంగం కలిగించడమేనని వారు విమర్శించారు. ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ప్రతి మహిళకు రక్షణ, స్వేచ్ఛ ఉండాలని మహాత్మా గాంధీ ఆకాంక్షించారని, అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని నేతలు గుర్తు చేశారు. ప్రతి పౌరుడికి తన మత సంప్రదాయాలను పాటించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఎవరూ ఇతరుల మతాలను అవమానించకూడదని వారు స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల కార్యదర్శి ఎం. గౌస్ పీర్, మండల సహాయ కార్యదర్శులు ముల్లా శర్మాస్ వలి, ఎస్. బషీర్ అహ్మద్, ఏపీ రైతు సంఘం కనేకల్ మండల అధ్యక్షుడు హెచ్.ఎస్. షఫీ అహ్మద్, దళిత హక్కుల సమితి కనేకల్ మండల కార్యదర్శి ఎస్సీ జనార్ధన్, రాంనగర్ శాఖ కార్యదర్శి తిప్పయ్య స్వామి, ఇన్సాఫ్ కమిటీ కనేకల్ మండల సభ్యులు ఎస్. గుడి నెంబర్ జిలాన్, కొత్తపల్లి లక్ష్మన్న, కొత్తపల్లి తిప్పే స్వామి, నూర్, దాదా పీర్, రియాజ్, ఆసిఫ్, ఖాసిం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల సహాయ కార్యదర్శి శర్మాస్ బి, ఇందిరమ్మ కాలనీ శాఖ కార్యదర్శి సలీమా, రిహాన తదితరులు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

## ముగిసిన అయోధ్య సైకిల్ యాత్ర


అయోధ్య నుంచి తిరిగి వచ్చిన శ్రీనివాసులును సన్మానిస్తున్న సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు

బత్తలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన యువకుడు భక్తి భావంతో అయోధ్య రాముడిని దర్శించుకోవడానికి చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం ముగిసింది. మండలంలోని గంటాపురం గ్రామానికి చెందిన జాంపుల శ్రీనివాసులు శ్రీరామున్ని దర్శించుకోవడానికి గత నెల 18వ తేదీన సైకిల్పై సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. స్వగ్రామమైన గంటాపురంలో ఇటీవల గ్రామంలో రూ.1.20కోట్లు వెచ్చించి అధునాతనంగా నిర్మించి, అందులో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యాక్రమాలను గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయం ప్రారంభమైన తరువాత అయోధ్యకు వస్తానంటూ మొక్కుకున్నట్లు తెలిపారు. దీంతో యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 12వ తేదీన అయోధ్యకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అక్కడే సైకిల్ను దేవస్థానంలో అప్పగించారు. తిరిగి శనివారం గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు శ్రీనివాసులును అభినందించారు. అదేవిధంగా సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు శాలువారప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ యాత్ర బాగా జరిగిందన్నారు. రోజుకు 100 నుంచి 120 కిలోమీటర్లు చొప్పున ప్రయాణం చేసినట్లు వివరించారు. దారి పొడవునా ప్రజలు తనను ఆదరించినట్లు తెలిపారు. జీవితంలో ఇది మరచిపోలేని అనుభూతి అన్నారు. ఈ కార్యక్రమంలో షరాబ్ యోగానంద అచారీ, సాకే గోపాల్, తిరుమల నాయుడు, యర్రగంగుల గోపాల్, బోయపాటి అంగడి నాయుడు, నెట్టెం వెంకటేష్, ఈర్తినేని ప్రకాష్, జాంపుల రామాంజనేయులు, బోయపాటి పెద్దన్న అరవేటి శివానంద తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరుకున్న సంగాలప్పస్వామి

బత్తలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త


యర్రాయపల్లి గ్రామానికి చేరుకున్న సంగాలప్పస్వామి

కురుబల ఆరాధ్యదైవం సంగాలప్పస్వామి రాప్తాడు మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామోత్సవం అనంతరం తిరిగి శనివారం మధ్యాహ్నం బత్తలపల్లి మండలం యర్రాయపల్లి గ్రామానికి చేరుకుంది. ఉమ్మడి ఖిఅనంతపురం జిల్లాలోని కురుబ సామాజికవర్గంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న దశాబ్దాల నాటి వివాదానికి తెరపడిన నేపథ్యంలో తొలిసారిగా గొల్లపల్లిలో శుక్రవారం రాత్రి అక్కడ గొల్లపల్లయ్యస్వామితో కలిసి గ్రామోత్సవం నిర్వహించారు. రెండు గ్రామాల్లోనూ భారీ పోలీసు బందోబస్తు మధ్య స్వాములు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యమైన నేతలు పర్యటించే సమయంలో ఇచ్చినట్లుగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సంగాలప్పస్వామి గ్రామంలోకి చేరుకున్న అనంతరం పోలీసులు వెనుదిరిగిపోయారు. పోలీసులు తీసుకున్న చర్యలు కారణంగానే ఊరేగింపు కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని గ్రామస్తులు చర్చించుకున్నారు. దీంతో పోలీసులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ గ్రామస్తులతో సమావేశమై ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఈ.. కార్యక్రమంలో సంగాలప్పస్వామి కాపులు, కమతం వంశీకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 20 ప్రభాతవార్త


పురపాలక సంఘ సభ్యులచే ప్రమాణం చేయిస్తున్న దృశ్యం

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో బ్రాంగం కళ్యాణదుర్గం పురపాలక సంఘం పరిధిలో పునరుత్పాదక శక్తి మరియు పర్యావరణహిత వ్యాపారాలు అనే అంశం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు స్థానిక టీ సర్కిల్ నందు ఉన్న పాత మునిసిపల్ ఆఫీస్ ప్రాంగణం లో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమం ను ఉద్దేశించి చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ పర్యావరణ పరిరక్షణ గూర్చి వివరించారు. అదేవిదంగా కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ప్లాస్టిక్ సంచులు వాడకం వల్ల పర్యావరణం ఏ విధంగా హాని కలుగుతుంది, భూమి ఏ విధంగా కాలుష్యం అవుతుందో వివరించారు. పునరుత్పాదక శక్తి వల్ల మనం ఏ విధంగా లబ్ది పొందుతున్నామో తెలియజేశారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ లను సందర్శించారు. తర్వాత సిబ్బంది చేత స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ సభ్యులు, కౌన్సిల్ సభ్యుల మహాలక్ష్మి సుధాకర్ రెడ్డి సచివాలయ సిబ్బంది నవీన్ కుమార్ మెప్మా సిబ్బంది, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం

ధర్మవరంటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త


దేవాలయానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని యాదవవీదిలో ఉన్న స్వయంభూ వినాయక దేవాలయ అభివృద్ధి కోసం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, ఆయన సతీమణి చిలకం ఛాయాదేవిలు అందజేశారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో వారు వినాయక అభివృద్ధికమిటి సభ్యులకు రూ.50వేలు నగదును అందజేశారు. అనంతరం ఆలయ అబివృద్ది కమిటిసభ్యులు చిలకం మదుసూదన్ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడే పల్స్ పోలియో వేయించండి: డాక్టర్ సందేశ్ షాలోం

గుమ్మఘట్ట డిసెంబర్ 20ప్రభాతవార్త



పల్స్ పోలియో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నేడు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలోని అంగన్వాడి సెంటర్లలో ఆయా పబ్లిక్ ప్రాంతాల లోని పల్స్ పోలియో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి. ఐదు సంవత్సరాల (0 5)లోపు పిల్లలందరికీ సంపూర్ణ ఆరోగ్యం కోసం తప్పకుండా రెండు చుక్కలు వేయించాలని డాక్టర్ సందేశ్ షాలోం మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని భారీ ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కు తల్లిదండ్రులు లేదా సంరక్షకులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సందేశ్ షాలోం ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛమైన మంచినీరు ఆరోగ్యానికి శ్రేయస్కరం

బత్తలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త


మినరల్ వాటర్ ప్లాంట్ ను దాతలతో కలిసి ప్రారంభిస్తున్న టిడిపి నేతలు

స్వచ్ఛమైన మినరల్ వాటర్ సేవిస్తే రోగాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండవచ్చునని పలువురు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఈదులముస్తూరు గ్రామంలో శ్రీసత్య సాయి సేవా గ్రూప్ ఆఫ్ సింగపూర్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను టిడిపి నేతలతో కలసి దాతలు ప్రారంభించారు. ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన స్థలము, నీరు గ్రామానికి చెందిన మారినేని పుష్పలత కిరణ్ కుమార్ దంపతులు ఉచితంగా అందజేస్తూ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు, పురిటిర్ సామాగ్రి ఉచితముగా అందజేసినారు. పూర్తిగా ఆధునీకరణ యంత్ర ములతో ఏర్పాటు చేసినారు. దీని ప్రారంభోత్సవానికి శ్రీసాయి సింగపూర్ సేవాదళ (సత్యసాయి), బత్తలపల్లి టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ముల్లగూరు కందేటి వెంకటేష్, చల్లా శ్రీనివాసులు, జక్కంపూడి నామభూషణం, గోనుగుంట్ల ప్రవీణ్ కుమార్, సర్పంచ్ ముసలప్ప, చిట్రా నాగభూషణ, బాలాంజనేయులు యాదవ్, స్థల దాతలు మారినేని పుష్పలత, మారినేని కిరణ్ కుమార్, గోనుగుంట్ల హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం రద్దుపై నిరసన

ధర్మవరంటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త


గాంధీవిగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం, రైతుసంఘం నాయకులు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తున్న వీజీ జీఆర్ ఎంఎం జోగు పేరు మార్చడంపై సీపీఎం, రైతుసంఘం నాయకులు శనివారం నిరసన చేపట్టారు. స్థానిక గాంధీనగర్లో మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తున్న వీజీ జీఆర్ ఎంఎం జోగు పేరు మార్చడంపై కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలపై నిరసన చేశారు. పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉపాది హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డాడు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత కుట్రలను కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలన్నారు. లేకపోతే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రదానకార్యదర్శి జంగాలపల్లిపెద్దన్న, సీపీఎం సీనియర్ నాయకులు ఎన్వెచ్బాషా, సీపీఎంపట్టణ కార్యదర్శి మారుతి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మండల అధ్యక్షులు ఎల్ఆదినారాయణ, చేనేతనాయకులు ఖాదర్ బాషా, హరి, నరసింహారెడ్డి, సోతలయ్య పాల్గొన్నారు

## ఘనంగా ప్రభుత్వాస్పత్రిలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమం


ప్రభుత్వాస్పత్రిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, ఆస్పత్రి అభివృద్ది కమిటీసభ్యులు

ధర్మవరంటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వం స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఇందులోభాగంగా ప్రభుత్వాస్పత్రిలో ఇన్చార్జ్ సూపరింటెండెంట్ హరిశ్రీనివాస్, ఏఓ ఉదయ్ బాస్కర్, అభివృద్ధికమిటి సభ్యులు డాక్టర్ సరసింహులు, గుండాపుల్లయ్య, వైద్యులు, సిబ్బంది, ఆలయ అభివృద్ది కమిటీసభ్యులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత చాలా ముఖ్యమన్నారు. అదేవిధంగా కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రిన్సిపల్, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకరరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ చిట్టెమ్మ, అధ్యాపకులు కిరణుమార్, పావని, భువనేశ్వరి, హైమావతి, సరస్వతి, మీనా, ధనుంజయ పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ విడి టిడిపిలో చేరిక

మడకశిర టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త.

మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశి ర మండలం వైసీపీ నాయకులు నారాయణప్ప ,నాగలింగప్ప ,నాగేంద్రప్ప, వీరలింగప్ప, శంకరప్ప, సన్నాడివ ప్ప మూర్తి ,చరణ్ ,కాంతయ్య ,లక్ష్మీకాంత నరసింహప్ప, హరీష్, నారాయణప్ప హనుమంతరాయ హరీష్ వీరితోపాటు 30కుటుంబాలు పసుపు కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు . వీరికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ: గ్రామాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంలోని సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ బాబు , ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి టిడిపిలోకి రావడం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ డైరెక్టర్ భక్తర్ , రఘురాం, రమేష్, కరియన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


వైసిపి నాయకులకు పసుపు కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

## గ్రామ పంచాయతీల్లో ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలి

బత్తలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త


వివిధ అంశాలపైన శిక్షణ ఇస్తున్న పంచాయతీ కార్యదర్శి భారతి

గ్రామాలను అభివృద్ధి చేసేందుకు పంచాయతీల్లో ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలని ఎంపీడీఓ నరసింహా నాయుడు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సొంత ఆదాయ వనరుల పెంపునకు సాంకేతిక వ్యూహాలుపై ఒక్క రోజు మండలస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణకు ఎంపీడీఓ నరసింహానాయుడు, డిప్యూటి ఎంపీడీఓ క్రిష్టప్ప, గ్రామ వార్డు సచివాలయాల శాఖ అధికారి(ఎంజిఓ) రామ్మోహన్నాయుడు, ఏఓ మల్లిఖార్జున ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దిలో ఆదాయ వనరులను పంచాయతీ ఎలా సమకూర్చుకోవాలో వివరించారు. స్వమిత్ర సర్వేలో భాగంగా చేపట్టిన సర్వేలో హద్దులు చూపించి పన్నులు వసూలు చేయాలన్నారు. తద్వారా వచ్చిన డబ్బులను గ్రామ అభివృద్ధికి వెచ్చించాలని సూచించారు. అనంతరం టీఓటీలు వివిధ అంశాలపైన శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణాతరగతుల్లో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వే అసిస్టెంట్లు తదితరులు హాజరయ్యారు.

## అక్రమ కేసుల్లో పట్టుబడ్డ మోటార్ సైకిళ్ళు వేలం

డి.హిరెహాళ్ డిసెంబరు 20 ప్రభాతవార్త

అక్రమ మద్యం తరలిస్తూ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ మోటారు సైకిళ్లను వేలం వేయనున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి శనివారం తెలిపారు. డి.హిరెహాళ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అక్రమ మద్యం తరలింపు కేసుల్లో పట్టుకున్న 5 మోటారు సైకిళ్లను ఈ నెల 22న మంగళవారం ఎక్సైజ్ అధికారుల సమక్షంలో డి.హిరెహాళ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం వేయడం జరుగుతుందని ఎస్.ఐ చెప్పారు. ఆసక్తి గలవారు రూ.3000లు దరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని ఎస్సై సూచించారు. వేలం అనంతరం డి. హీరేహాళ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన కర్ణాటక మద్యంను ధ్వంసం చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## ఘనంగా ధనుర్మాస పూజలు

మడకశిర టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త.


శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథన్ని లాగుతున్న మహిళా మాత్రలు.

పట్టణంలోని శ్రీ కోట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు మొదటి శనివారం నిర్వహించారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం మహిళలు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారికి సాయంత్రం తిరుప్పావై పారాయణం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు, ఆలయ కమిటీ మెంబర్లు, భక్తులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ రథన్ని ప్రదర్శనలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రవి స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొడికొండ చెక్ పోస్ట్‌కు సమీపంలో ఆదేప్పల్లి వద్ద కారు లారీ డీ

### గోరంట్ల మండలం కమ్మవారి పల్లి వాసులు ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం


మృతి చెందిన శ్రీరాములు,మృతి చెందిన డ్రైవర్.

గోరంట్ల డిసెంబర్ 20 ప్రభాత వార్త

ఆరోగ్యం బాగోలేదని ఆసుపత్రికి వెళితే తిరుగు ప్రయాణం ప్రాణాలే పోగొట్టుకున్న అభాగ్యుల సంఘటన అందరిని కంట కన్నీరు తిప్పిస్తున్నాయి. ఇలాంటి సంఘటన శనివారం తెల్లవారుజామున ఆంధ్ర సరిహద్దు ప్రాంతం బాగేపల్లి, కుడికుంట చెక్పోస్ట్ మధ్యలోణి ఆదేప్ప పల్లి గ్రామ క్రాస్ వద్ద ప్రమాదం చోటుచేసుకుని గోరంట్ల మండలంలోని కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన ఇతర వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఒకరి పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటనలో మండలంలోని కోట కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన గోవిందు అనే వ్యక్తికి ఆరోగ్యం బాగా లేకపోతే తన మామ శ్రీరాములు అదే గ్రామానికి చెందిన ఒక ప్రైవేటు కారు అద్దెకి తీసుకొని వైద్య పరీక్షల నిమిత్తం బెంగళూరుకు వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా సంఘటన స్థలం వద్ద మలుపులో క్షతగాత్రులు ప్రయాణిస్తున్న కారును మరో లారీ ఢీకొన్న సంఘటనలు కారు డ్రైవర్ హరికృష్ణ, శ్రీరాములు అక్కడికక్కడే మృతి చెందగా చికిత్సల కోసం బెంగళూరు వెళ్ళిన గోవిందు తీవ్ర గాయాల పాలై విషమ పరిస్థితి లో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన వ్యక్తులు ఇద్దరు మృతి చెందడం మరో వ్యక్తి పరిస్థితి విషమంగా మారడంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అమలుకున్నాయి. ప్రమాదానికి కారణమైన లారీ అక్కడ నుంచి ఉడాయించినప్పటికీ అనంతరం పోలీసులు వాటిని మరో ప్రాంతంలో స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

## ఉపాధ్యాయురాలి దాతృత్వం నిరుపేద విద్యార్థులకు బట్టలు పంపిణీ

పెనుకొండ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)


విద్యార్థులకు బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వెంకటరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోషియల్ అధ్యాపకురాలు గిరిజమ్మ దాతృత్వంతో తల్లిదండ్రులు లేని11మంది పేద విద్యార్థులకు రిలయన్స్ ట్రెండ్స్ నుంచి సొంత డబ్బులతో విద్యార్థులు కోరుకున్న కొత్త దుస్తులను కొని మండల విద్యాధికారి రాఘవయ్య చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ రాఘవయ్య మాట్లాడుతూ గిరిజమ్మ దాతృత్వం గురించి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణస్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యయ బృన్దద భారతి, కరుణ కుమారి, రేష్మ భాను, ఆనందమ్మ, నరేష్ కుమార్, బాబు, చంద్రశేఖర్ విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 20-12-2025 PM 10:37 Page 1



## వైభవంగా లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం

### -భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన క్షేత్రం

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి పల్లకీ మోస్తున్న ఆలయ ఈవో సి.యన్.తిరుమలరెడ్డి, సిబ్బంది

జిల్లాలో ప్రసిద్ధ చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పుష్యమాసం శుద్ధ పాడ్యమి శనివారం సాయంత్రం సాంప్రదాయం ప్రకారం లక్ష్మినరసింహస్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి ప్రధానాలయం చుట్టూ ప్రదిక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలి వచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు జీవితానికి రక్ష - డా.శివానంద

అగళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



పల్స్‌పోలియోపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రెండు చుక్కలు జీవితానికి రక్ష అని డాక్టర్ శివానంద అన్నారు. పోలియో నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బృహత్తర కార్యక్రమాన్ని డిసెంబర్ 21న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించడానికి ర్యాలీ రూపంలో అవగాహన నిర్వహించారు. పల్స్ పోలియో సమాచారంకు సంబంధించి గోడ పత్రికలను విడుదల చేశారు. 0 నుంచి 5 ఏళ్ల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. 20వ తేదిన ఇనగలూరు పుర వీధుల గుండా పోలియో చుక్కల గురించి స్కూల్ పిల్లల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా పూలపల్లి, దొక్కలపల్లి, తొనసనపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. పిల్లలు ఆరోగ్యంగా జీవించాలంటే తప్పనిసరిగాపోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో నిర్మూలన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. 21వ తేది పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకుని వెళ్లని వారు 22, 23 తేదీల్లో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూలపల్లి ప్రధానోపాధ్యాయులు కాంతరాజు, సూపర్‌వైజర్ జయమ్మ, ఆశావర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాదవ మహాసభను జయప్రదం చేయండి

### జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నాయకులు

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న పుట్టపర్తిలోని సాయిఆరామంలో జిల్లా యాదవ మహాసభ నిర్వహించినునట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప యాదవ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సమావేశానికి అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళరావు, రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులకు జనాభా ప్రాతిపదికన ప్రతి రాజకీయ పార్టీ సముచిత స్థానాలు కేటాయించాలని నిర్ణయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యాదవులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి పలు నిర్ణయాలు తీసుకొని చర్చించడం జరుగుతుందన్నారు. యాదవ కులం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి యాదవులలో చైతన్యం తీసుకురావడానికి అందరూ కలిసికట్టుగా సాయిశక్తుల కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని యాదవ సంఘం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి దేవనరసింహప్ప యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల ఉమాపతి యాదవ్, యాదవ్ సంగం నాయకులు గంగాధర్ యాదవ్, రంగస్వామి యాదవ్, బాబు యాదవ్, రాజగోపాల్ యాదవ్, వెంకటేష్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, బాలాజీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఎంఈఓ తనిఖీ

రొళ్ల డిసెంబర్20 ప్రభాతవార్త:



విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈఓ

మండలంలోని పలు పాఠశాలను మండల విద్యాధికారి శ్రీధర్ తనిఖీ చేశారు. అందులో ప్రధానంగా దొమ్మర హట్టి సమీపంలోని బాలుర గురుకుల పాఠశాలను ఎంఈఓ శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న వంద రోజుల కార్యాచరణను ఆయన పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల రోజువారీ ప్రణాళికపై ఆరా తీశారు. 88 మందికి గానూ 83 మంది విద్యార్థులు హాజరైనట్లు గుర్తించారు. అనంతరం ఎండిఎం, స్టూడెంట్ వర్క్ బుక్స్, విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరు దస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేడే పల్స్ పోలియో తల్లిదండ్రులు పిల్లలకు తప్పక వేయించండి: డాక్టర్ హరిత



డాక్టర్ హరిత

తాడిమర్రి డిసెంబర్ 20(ప్రభాతవార్త)

నేడు మండల వ్యాప్తంగా పల్స్ పోలియో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయి. ఐదు సంవత్సరాల (0 5)లోపు పిల్లలందరికీ సంపూర్ణ ఆరోగ్యం కోసం తప్పకుండా రెండు చుక్కలు వేయించాలని డాక్టర్ హరిత మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

## పేద ప్రజలకు వరం ఉపాధి హామీ పథకం ...మాజీ ఎమ్మెల్యే సుధాకర్

### విడతలవారీగా పోరాటం ఉధృతం చేస్తాం .. ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చి కుట్ర..

మడకశిర టౌన్ డిసెంబర్ 20 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

పేద ప్రజలకు వరంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును కేంద్ర ప్రభుత్వం నీరుగారిచేందుకు కుట్ర పన్నిందని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ధుయబెట్టారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతు:దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కరువు కాటకాలతో 2006 ముందు ప్రజలు కొట్టుమిట్టాడుతుంటే అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్పర్సన్ శ్రీనివాస్ సోనియా గాంధీ జిల్లాలోని బండ్లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనిని ప్రారంభించి. ప్రత్యేక చట్టాన్ని చేశారన్నారు. వలసలు నివారించేందుకు చేసిన ఈ చట్టంలో ఉపాధి పని అడిగిన 15 రోజుల్లోనే పని కల్పించి ఆ 15 రోజులు వేతనం ఇచ్చే విధంగా చట్టాలు చేశారన్నారు. ప్రతి వ్యక్తికి వంద రోజులు పని కల్పించి వారం లోపే వేతనాన్ని ఇచ్చే విధంగా చట్టాన్ని తీసుకువచ్చి శ్రమజీవులకు ఉపాధి కల్పించారన్నారు. సమాన పనికి సమాన వేతనం అందిస్తూ మహోత్తర చట్టాన్ని చట్టం వల్ల అనేకమంది లబ్ధిపొందారన్నారు. పండ్ల తోటల పెంపకం గ్రామీణ రహదారి నిర్మాణం నీటి గుంటల నిర్మాణం గ్రామాల అభివృద్ధికి ఈ పథకం పేదలకు ఎంతో ఉపయోగపడిందన్నారు అలాంటి పథకాన్ని నేడు ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్లో ఒకమిషన్ తీసుకువచ్చి జి రామ్ జి అని పథకాన్ని పేరు మార్చి పూర్తిగా జాతీయఉపాధిహామీపథకాన్ని నీరుగారుచేందుకు బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. వందరోజుల పనిని సైతం చర్చించలేదన్నారు. ఉపాధి హామీ కింద గతంలో కేంద్ర ప్రభుత్వం 100 నిధులు ఇచ్చేది నేడు ఈ మిషన్ వల్ల కేంద్రప్రభుత్వం 60రాష్ట్రప్రభుత్వం 40శాతం ఇచ్చే విధంగా మార్చారన్నారు. జిల్లా నాయకులతో మంగళవారం బండ్లపల్లి లో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు రోజుల్లో ఉపాయం పథకంపై విడుదలవారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని దీని ప్రజలకు తీసుకెళ్ళేందుకు మేధావులు ప్రజలతో పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ మంజునాథ్. పట్టణ కన్వీనర్ బాబు ప్రసాద్. న్యాయవాది గోపి పాల్గొన్నారు.

## ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

బత్తలపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



అన్నదానం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల శంకర్, తదితరులు

మండల కేంద్ర మైన బత్తలపల్లి లోని ఆర్డీటి ఆసుపత్రి వద్ద రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి. జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శనివారం ఆసుపత్రి ముందు జిల్లా బీసీ సంక్షేమ ఖసంఘం అధ్యక్షులు నామాల శంకర్ మనమరాలు ఖ్యాతిశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి సోమవారం ఆర్డీటి ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎక్కడి నుంచో సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి అటెండర్లకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య. సహాయ కార్యదర్శి వెంకటరమణ, దర్మవరం పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు రవి. తిరుపాలు, కొండయ్య, నరసింహులు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణానికి కృషి చేద్దాం

### - విశ్వహిందూ సమ్మేళన లో వక్తలు పిలుపు

### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న వీరభద్ర శివాచార్య స్వామీజీ, జపానంద స్వామీజీ



ర్యాలీగా వస్తున్న దృశ్యం

అమరాపురం డిసెంబర్ 20 ప్రభాతవార్త



భరతమాతకు విశేష పూజలు దృశ్యం



మాట్లాడుతున్న స్వామీజీ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు హిందూ సమ్మేళన కార్యక్రమం శనివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ క్షేత్రం సిద్ధరబెట్ట వీరభద్ర శివాచార్య స్వామీజీ, పావగడ రామకృష్ణ ఆశ్రమం పీఠాధిపతులు జపానంద స్వామీజీ లకు పూర్ణకుంభ స్వాగతాన్ని పలికారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ కర్ణాటక రాష్ట్ర ఆర్ఎస్ఎస్ క్షేత్ర కార్యనిర్వాహక తిప్పేస్వామి, రాష్ట్ర సేవ లక్ష్మీ చేతన్ , హిందూ సమ్మేళన అధ్యక్షులు శివకుమార్ గౌడ్, హిందూ సమ్మేళన కమిటీసభ్యులు పీఎం చంద్రశేఖర్, నాగభూషణ్, లింగేశ్, రఘు, గుండురావు, శివ రుద్రప్ప, మాదేరు శివన్న, విశ్వేశ్వర ఆరాధ్య, డాక్టర్ బసవరాజు, హనుమంత రాయుడు, చంద్రశేఖర్ గుప్తా, శివకుమార్, తదితరులు విచ్చేసిన స్వామీజీలను, ప్రముఖులను ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ వేదికలో సిద్ధర బెట్ట శివాచార్య స్వామీజీ, పావగడ రామకృష్ణ ఆశ్రమం పీఠాధిపతులు జపానంద స్వామీజీ మాట్లాడుతూ నవభారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్వామి వివేకానంద, భగత్ సింగ్, చంద్రశేఖర్ అజాద్, శివాజీ రాణి చెన్నమ్మ వంటి మహనీయులు దేశానికి ఆదర్శంగా కృషి చేశారని యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి దేశభక్తిని నిలవరుచుకుని భరతమాత బిడ్డలుగా సంస్కృతిలో భగవద్గీత, రామాయణం, దేశభక్తిని అలవర్చుకొని హిందూ సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లడానికి కృషి చేయాలన్నారు. పురాతన సంస్కృతి నేడు కనుమరుగైందని దీని రక్షణ కోసం మాతృభూమి పట్ల గౌరవంతో యువకులు నవభారత నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఉమ్మడి కుటుంబాల పట్ల మహిళ మాతలు దృష్టి సారించి పిల్లలకు ఉమ్మడి కుటుంబాల యొక్క వ్యవస్థల గురించి తెలియజేయాలన్నారు. ఆంధ్ర తెలంగాణ కర్ణాటక రాష్ట్ర ఆర్ఎస్ఎస్ క్షేత్ర కార్యనిర్వాహక్ తిప్పేస్వామి మాట్లాడుతూ భారతదేశాన్ని మొగలులు మరియు బ్రిటిష్ లు దాదాపు 300 సంవత్సరాలు పరిపాలన చేసి హిందువులను బానిసలుగా చేసుకొని హింసించారన్నారు. 526 సంవత్సరాల పురాతన శ్రీరామ మందిరాన్ని అయోధ్యలో నిర్మాణం చేసి హిందూ జాతికి అంకితం చేసినట్లు, అదేవిధంగా 370 ఆర్టికల్ ను రద్దుచేసి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు వివిధ సంస్కృతి కార్యక్రమాలను వేదిక వద్ద నృత్య ప్రదర్శన చేశారు. ఏకపాత్రాభినయం చేసిన విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు.

## రైల్వే సీనియర్ సిటిజెన్ల కష్టాలు

### స్టేట్ బ్యాంక్ శాఖను కిందికి మార్చాలంటూ విన్నపం. ఏటీఎం సౌకర్యం కల్పించండి ఖాతాదారులు డిమాండ్..

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 20 ప్రభాత వార్త




డిఆర్ఎం ఆఫీస్ లో మెడపై ఉన్న స్టేట్ బ్యాంక్



మెట్ల మార్గంలో దిగడానికి ఇబ్బంది పడుతున్న సీనియర్ సిటిజన్.

గుంతకల్ రైల్వే డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ శాఖను కిందికి మార్చాలంటూ సీనియర్ సిటిజెన్లు వాపోతున్నారు. గుంతకల్ డివిజన్లో స్టేట్ బ్యాంక్ ను ఏర్పాటు చేశారు రైల్వే ఉద్యోగుల సౌకర్యం కొరకు వారి అకౌంట్లోను కొంతమంది రైల్వే ఉద్యోగస్తులు అకౌంట్లను ఓపెన్ చేసుకున్నారు. స్టేట్ బ్యాంక్ శాఖ మేడ పైన ఉండడంతో సీనియర్ సిటిజెన్లు మహిళలు సైతం మెట్లు ఎక్కి పైకి వెళ్లాలంటే భయపడుతున్నారు..గతంలో ఎన్నో మార్లు అధికారులను కలిసి శాఖను కిందికి మార్చాలంటూ వేడుకున్నామన్నారు. బ్యాంక్ అధికారులు ఖాతాదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్టేట్ బ్యాంక్ శాఖను కిందికి మార్చాలంటూ అధికారులకు సీనియర్ సిటిజెన్లు మహిళలు విన్నవించుకుంటున్నారు. మరియు రైల్వే డివిజన్ కాంపౌండ్ లో ఏటీఎం సౌకర్యం ను ఏర్పాటు చేయాలని ఉద్యోగస్తులు బ్యాంక్ అధికారులకు కోరుకుంటున్నారు. ఈ విషయంపై గుంతకల్ డిఆర్ యం దృష్టి పెట్టి స్టేట్ బ్యాంక్ శాఖను కిందికి మార్చాలని ఏటీఎం సౌకర్యం కల్పించాలంటూ ఉద్యోగస్తులు కోరుకుంటున్నారు.

## హిందూసమ్మేళానికి తరలిరండి

ధర్మవరంటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త



యోగా అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డి

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం 4గంటలకు నిర్వహించే హిందూసమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని యోగా అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కుటుంబసమేతంగా వచ్చి హిందూధర్మాలు, కుటుంబ విలువలు, సమాజ విలువలు, ప్రకృతి వనసరులు ఏవిధంగా సంరక్షణ చేసుకోవాలి, మంచి జీవితం సుఖసంతోషాలతో ఏవిదంగా జీవించాలన్న అంశాలు తెలుసుకోవచ్చన్నారు. హిందూ ధర్మప్రచార స్వామీజీల ప్రసంగాలు భారతీయసంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

పెనుకొండ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)

పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం కళాశాల ప్రిన్సిపల్ కే సుదర్శన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. విద్యార్థుల చేత స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రమదానం చేసి పరిశుభ్రతను పాటించవలనని మీ తోటి వారికి పరిసరాలు మరియు నివాసాల ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి పై అవగాహన కలిగి ఉండవలెనని విద్యార్థులకు తెలియజేశారు, తడి చెత్త పొడి చెత్త గురించి అవగాహన, మరియు ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వేస్టేజ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీలేఖ, శివన్న, రవికుమార్, నరసింహమూర్తి, ఆర్ఆర్ సి, జయప్రకాష్ పాల్గొన్నారు.

## జాతీయ రహదారి జయమంగళి నది వంతెన పై పెద్ద రంధ్రం..

### నాసిరక, నాణ్యత లేని నిర్మాణాలతో జాతీయ రహదారులపై మృత్యుఘంటికలు..

పరిగి డిసెంబర్ 20 (ప్రభాత వార్త)



రహదారి పై ఏర్పడిన గొయ్యి

భారతదేశ అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచే జాతీయ రహదారులు నేడు గుత్తేదారుల ధనదాహానికి బలై ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించే జాతీయ రహదారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నాసిరక నిర్మాణాలు నిర్మించబడుతున్నాయన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. దేశవ్యాప్తంగా గొప్ప పేరున్న నిర్మాణ సంస్థలకే జాతీయ రహదారి పనులు దక్కుతున్నప్పటికీ, ఆ సంస్థలు నిర్మాణ నిబంధనలు పాటించకుండా పనులు చేయడం వల్ల ప్రమాదాలు తప్పడంలేదు. ఒప్పంద కాలం కూడా పూర్తికాకుండానే వంతెనలు, రహదారులు కుంగిపోవడం, పగుళ్లు ఏర్పడడం ప్రజల్లో భయాందోళనకు కారణమవుతోంది. ఇలాంటి నిర్లక్ష్య నిర్మాణాలపై జాతీయ నిబంధనలు, నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాసిరక పనులు చేసిన నిర్మాణ సంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టడం, జరిమానాలు విధించడం, భవిష్యత్తులో ప్రభుత్వ పనులకు అనర్హులుగా ప్రకటించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవలి ఘటనగా, కొడికొండ–శిర మధ్య నిర్మిస్తున్న 544 నివ జాతీయ రహదారిపై, పరిగి మండలం నేతుల పల్లి గ్రామ సమీపంలో నాలుగేళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి కుంగిపోయి భారీ చిల్లు ఏర్పడింది. ఈ ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అదే సమయంలో రాత్రివేళ ప్రయాణికులతో కూడిన వాహనం అక్కడుగా వెళ్లి ఉంటే ఘోర ప్రమాదం జరిగి అనేక ప్రాణాలు గాల్లో కలిసిపోయే పరిస్థితి ఉండేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా జాతీయ రహదారి నిర్మాణం పూర్తి కాలేదు. ప్యాకేజీల వారీగా కొన్ని ప్రాంతాల్లో పనులు పూర్తిచేసి వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లోనే అత్యంత ప్రమాణాలతో నిర్మించాల్సిన జాతీయ రహదారి బ్రిడ్జి ఇలా కుంగిపోవడం అత్యంత బాధాకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, తక్షణమే మరమ్మతులు చేపట్టడంతో పాటు, బాధ్యులైన నిర్మాణ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే అభివృద్ధి పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్టేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## అంగన్‌వాడి ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

లేపాక్షి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని చోళసముద్రం అంగన్‌వాడి కేంద్రంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుండి 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన అన్ని పత్రాలను జతపరచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు అందచేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## పల్స్ పోలియో ప్రాముఖ్యతపై ర్యాలీ

గోరంట్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణ ప్రధాన వీధుల్లో స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి ఫ్లెక్సీలు చేతబూని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతూ పోలియో చుక్కల ప్రాధాన్యతపై ప్రజలకు వివరిస్తూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి వాసు, ఎంపిహెచ్ఓ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల లీగల్ అడ్వైజర్‌గా కోరి చంద్రశేఖర్

గుంతకల్లు, డిసెంబర్ 20 ప్రభాతవార్త



చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న ఆర్ఎంపీ వైద్యులు

గుంతకల్లు పట్టణ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల లీగల్ అడ్వైజర్ గా కోరి చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ప్రథమ చికిత్స వైద్యుల ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఖాదర్‌వలిఖాన్, హరినాథ్, కోశాధికారి దాదానూర్, ఉపాధ్యక్షులు నాగరాజు, సలహాదారులు జాఫర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌తో కుటుంబాలు సర్వనాశనం

### -ఎక్సైజ్ సిఐ ఉమాదేవి

గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వినియోగంతో విద్యార్థుల జీవితాలు నాశనం కావడంతో పాటు, కుటుంబాలు నాశనం అవుతాయని ఎక్సైజ్ సిఐ ఉమా దేవి పేర్కొన్నారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధి యువత చేతుల్లో ఉందని, డ్రగ్స్, మాదకద్రవ్యాల నివారణతోనే సాధ్యపడుతుందని ఆమె అన్నారు. ఈ వ్యసనానికి బానిసలు అయితే సమాజంలో వారి నైతిక విలువలు దెబ్బతింటాయని విద్యార్థులకు ఆమె సూచించారు. స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ఏఓ ఇంతియాజ్‌బాషా, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### -స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీలో అధికారులు



పట్టణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీలో ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించుకొని పర్యావరణ పరిరక్షణకు దోహదపడుదామని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో యం.సతీష్‌కుమార్ అన్నారు. శనివారం ఉరవకొండ



మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్

పట్టణంలో పంచాయతీ కార్యాలయం వద్దనుండి స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ పర్యావరణానికి హాని చేకూరుస్తుందని ప్లాస్టిక్ కవర్లలో ఆహారం, ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని తాగవద్దన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఉరవకొండను ప్లాస్టిక్ వినియోగ రహిత పట్టణంగా ఆదర్శంగా నిలపడానికి అందరూ ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఆది, సోమ, మంగళవారాల్లో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియోచుక్కలు వేయించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ యం.జయప్రకాష్‌గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, పంచాయతీ మేస్త్రీలు లేపాక్షి, మహేష్, హనుమంతు, రామాంజినేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ అఖిల్, సచివాలయాల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ హరిత రాయబారులు, వెలుగు సీసీలు, వీవోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిఎ పరీక్షలో సత్తా చాటిన వసంత

అగళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఛాన్సలర్ నుంచి ఎంబిఎ పట్టా పుచ్చుకుంటున్న వసంత

మండల పరిధిలోని బొమ్మానవల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు లింగరాజు కుమార్తె వసంత కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు విద్యానిధి కాలనీలో ఎంబిఎ విద్యను అభ్యసించారు. ఎంబిఎ పరీక్షలో 85శాతం ఉత్తీర్ణత సాధించారని, మంచి ప్రతిభ కనబర్చారని, మంచి మార్కులు సాధించారని, ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిభ చాటిన విద్యార్థిని అభినందించారు.

# మెరుగైన నిర్వహణతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం

## జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్

పుట్టపర్తి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



వీడియో కాన్ఫరెన్స్లో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

జిల్లాలో అమలవుతున్న రీ సర్వే, హాస్టల్ నిద్ర తనిఖీలు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డాక్యుమెంట్ల అప్లోడ్ తదితర ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిలో లోపాలను సరిదిద్దుకొని మెరుగైన నిర్వహణతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీ సర్వే, హాస్టల్ నిద్ర తనిఖీలు, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డాక్యుమెంట్ల అప్లోడ్ తదితర అంశాలపై జిల్లా, డివిజన్, అధికారులు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అధికారి తన పరిధిలోని అంశాలపై పూర్తి సమాచారంతో ఉండాలని, జారీ చేసిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో నిర్వహించిన నిద్రా తనిఖీలలో భాగంగా విద్యార్థుల భద్రత, హాజరు, వసతి సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, శౌచాలయాలు, భోజన నాణ్యత వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. నివేదికల్లో గుర్తించిన లోపాలను కాలపరిమితి లో తప్పనిసరిగా సరిదిద్దాలని, సంబంధిత శాఖాధికారులు ప్రత్యక్ష బాధ్యత వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఈ, జిల్లా ప్రాజెక్ట్ అధికారి, డిసిహెచ్ఎస్, డీఎంహెచ్ఓ, పశుసంవర్ధక శాఖ, పంచాయితీ, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, డీఎల్పీవోలు, డిప్యూటీ ఎంపిడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

# 22న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త



ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుండి శ్రీవారి హుండీల ఆదాయాన్ని లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్. తిరుమలరెడ్డి శనివారం తెలిపారు. స్వామివారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు, ముడుపులులను హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కించడం జరుగుతుందన్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనేవారు సాంప్రదాయ దుస్తులైన తెల్ల పంచ, కండువా మాత్రమే ధరించి పాల్గొనాలని సూచించారు.

# భరోసా ఇస్తే బాలికలు దేన్నైనా సాధించగలరు

## -ఐసీడీఎస్ మిషన్ కోఆర్డినేటర్ డా॥బి.ఎన్.శ్రీదేవి

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ మిషన్ కోఆర్డినేటర్ డా॥బి.ఎన్.శ్రీదేవి

భరోసా ఇస్తే బాలికలు దేన్నైనా సాధించగలరని మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డా॥బి.ఎన్. శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని షేక్షానుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల రహిత భారత దేశం కార్యక్రమంలో భాగంగా బాలికల రక్షణ, విద్య, చట్టపరమైన అవగాహన పెంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు ధైర్యంగా ఉండాలని అప్పుడే లక్ష్యానికి చేరుకోగలరన్నారు. బాలికలు ఆన్‌లైన్ గేమ్స్, ప్రమాదకర సోషల్ మీడియా కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేధింపులు ఎదురైనా వెంటనే 112, 100, 1098 నంబర్లకు కాల్ చేస్తే పోలీస్‌శాఖ వెంటనే స్పందిస్తుందన్నారు. బాల్య వివాహాలవల్ల అనేక మానసిక, ఆరోగ్యకరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రిస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అరుణ, కార్యకర్తలు రబియా, నాగవేణి, మల్లేశమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు వేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

రామగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



సిమెంట్ రోడ్డును చూపుతున్న నాయకులు, ఆలయ పెద్దలు

రామగిరి మండలం ఎంసి పల్లె పంచాయితీ గరిమే కలపల్లి గ్రామంలో తోపులో వెలసిన గ్రామ దేవత శ్రీ శ్రీ వీర ఓబమ్మ దేవత గుడి నుండి గరిమేకలపల్లి గ్రామంలోకి సిమెంటు రోడ్డు నిర్మించారు. ఇందుకు కృషి చేసిన రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ చౌదరి పెద్దయ్యల సహాయ సహకారములతో శ్రీకృష్ణదేవరాయకన్స్ట్రక్షన్ కంపెనీ ఎల్.రామకృష్ణ చౌదరి అధ్వర్యంలో గ్రామ దేవత గుడి కట్ల పెద్దలు గద్ది తిప్పన్న మంగాపురం బ్యాంక్ ఆదినారాయణ, గద్దినారాయణ, తెలుగుదేశం పార్టీ రామగిరి మండలం సింగిల్ విండో అధ్యక్షులు మంగాపురం ముత్యాలన్న, పి.సత్యనారాయణ, డీలర్ ఆదిశేషులు, మంగాపురం కంసాలి నాగేష్, ఎరుకల రామాంజనేయులు, గుడి పూజార్లు ఓబరాజు, నాగప్ప సందర్శించి గ్రామస్తుల తరపున ఎంఎల్‌ఎకి ఎల్.నారాయణ చౌదరి, పెద్దయ్యకి ఎల్‌కి, రామకృష్ణ చౌదరి కి ధన్యవాదములు తెలియజేశారు.



# శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవత దేవస్థానము

రామగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవత దేవస్థానములో శనివారం హుండీని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, రామగిరి కెనరా బ్యాంకు సిబ్బంది, ముత్యాలమ్మ పల్లి గ్రామ ప్రజలు, గంగంపల్లి గ్రామ ప్రజలు, భక్తాదులు, దేవస్థానం అర్చకుల నడుమ లెక్కించారు. హుండీలో 50 రోజులకు గాను రూ4,82,480/ వచ్చినదని, 60 గ్రాముల బంగారు, 172 గ్రాములు వెండి వచ్చినదని శ్రీ ముత్యాలమ్మ దేవత దేవస్థానం కార్యనిర్వాహన అధికారి బి.ఆర్. వెంకటేశులు తెలియజేశారు.

# 3,170 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యం

## -అవగాహన ర్యాలీలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్



అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త

ఈనెల 21, 22, 23 తేదీల్లో మూడు రోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పీహెచ్‌సీ పరిధిలో గ్రామాల్లో 0 నుండి 5 సంవత్సరాలోపు వయసుగల 3,170 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో శనివారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, పాఠశాలల విద్యార్థులతో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 14 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కల మందు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్త రమేష్, ఏఎన్ఎం ఆశాజ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ -స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్, సిబ్బంది

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ తదితరులు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించి కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ పర్యావరణం ద్వారా మనకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం లభిస్తుందని ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. సహజ వనరులను పొదుపుగా వినియోగించుకొని భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యం.పరమేష్, అధ్యాపకులు నీలి వెంకటేశులు, ప్రభాకర్, సుధాకర్, సీతారామగుప్త, రామాంజినేయులు, నాగేంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోండి

## -ఎంఈవోకు విన్నవించిన పీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యం.హిరణ్య

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త



ఎంఈవో హెచ్.ఈశ్వరప్పకు వినతిపత్రం అందిస్తున్న పీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యం.హిరణ్య

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శాంతినికేతన్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యం.హిరణ్య కోరారు. శనివారం ఆయన మండల వనరుల కేంద్రంలో ఎంఈవో హెచ్.ఈశ్వరప్పకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యం.హిరణ్య మాట్లాడుతూ శాంతినికేతన్ పాఠశాల రేకుల షెడ్లలో కనీస మౌళిక వసతులు లేకుండా గాలి, వెలుతురు కూడా సరిగ్గాలేని ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారన్నారు. చిన్నపాటి వర్షం కురిసినా తరగతి గదులు కారుతున్నాయని, టాయిలెట్లు కూడా సరిగా లేవని వివరించారు.

# రేపు మండల సర్వసభ్య సమావేశం

రామగిరి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

రేపు (22-12-2025)న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారి కె.సాయిలీలా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున సోమవారం మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శిలు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆమె తెలియజేశారు.

# నేడే పల్స్ పోలియో..విజయవంతం చేయండి

## - మండల పరిషత్ అధికారి లక్ష్మీనారాయణ

బెలుగుప్ప, డిసెంబర్ 20 ప్రభాతవార్త



పల్స్ పోలియో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ అధికారి ఎఎన్ఎం రాధమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పల్స్ పోలియోపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పల్స్ పోలియో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ 0-5 సంవత్సరాల వారికి రెండు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని, గ్రామాలలోని చిన్నారులకు సైతం తప్పకుండా వేయించాలని, అనంతరం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు వేయాలని సూచించారు.

# మార్క్‌ఫెడ్ ద్వారా జనవరి రెండో వారంలోగా కంది కొనగోలు కేంద్రాలు

## -వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

మార్క్‌ఫెడ్ ద్వారా జనవరి రెండో వారంలోగా ప్రతి మండలంలోనూ కంది కొనగోలు కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్ పరిధిలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, గుంతకల్లు మండలాల్లో 1,02,188 ఎకరాల్లో కంది పంట సాగులో ఉందన్నారు. ఇందులో ఎల్ఆర్‌జీ-105, 52, ధనలక్ష్మి, నిర్మల్, లేపాక్షి పింక్ రకాలు ప్రస్తుతం కోత దశలో ఉన్నాయన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా పంట కొనగోలు చేయాలంటే ప్రతి రైతు ఖరీఫ్-2025 సీజన్‌లో ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేసుకొని ఉండాలన్నారు. గింజ నాణ్యత ప్రమాణాల్లో తేమ 12శాతం ఉండాలన్నారు. రైతు సేవా కేంద్రాల్లో రైతులు ఈనెల 31వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కంది క్వింటాల్‌కు ప్రభుత్వం 8,000 రూపాయలు కనీస మద్దతు ధర ప్రకటించిందని రైతులు ప్రభుత్వానికి పంటను విక్రయించి లాభపడాలని ఏడీఏ సూచించారు.

# పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

## - 0-5 సంవత్సరాలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పిలుపు



ఆసుపత్రివద్ద ర్యాలీను ప్రారంభిస్తున్న వైద్యులు

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త

ఈనెల 21వ తేదీ ఆదివారం జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ ఉరవకొండ సీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ఉరవకొండ పట్టణంలో ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆసుపత్రి నుండి బ్యానర్లు, ప్లకార్డులతో మొదలైన ర్యాలీ క్లాక్‌టవర్ కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సీహెచ్‌సీ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి, డాక్టర్ సాహితి మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలు 4,541 మంది ఉన్నారన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం 21 నుండి 23 వరకు మూడు రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఇందుకోసం పట్టణంలో 20 పోలియో బూత్‌లను, ఒక ట్రాన్సిట్ పాయింట్‌ను ఆర్టీసీ బస్టాండులో, ఒక మొబైల్ టీంను 88 మంది సిబ్బందితో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి రోజు పోలియో కేంద్రాల్లో రెండు, మూడవ రోజు ఇంటింటికీ వెళ్లి పిల్లలకు చుక్కల మందు వేయడం జరుగుతుందని వివరించారు. పోలియో వ్యాధి నివారణకు పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరని, పోలియో రహిత సమాజ స్థాపనకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వమిత్వ ఇంటింటి సర్వే విజయవంతానికి సహకరించండి

## - ఉరవకొండ గ్రామసభలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, డిసెంబరు 20 ప్రభాతవార్త



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండలో ప్రారంభం కానున్న స్వమిత్వ ఇంటింటి సర్వే విజయవంతానికి అందరూ సహకరించాలని ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో యం. సతీష్‌కుమార్ కోరారు.



హాజరైన ప్రజలు

పట్టణంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన స్వమిత్వ ఇంటింటి సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వమిత్వ సర్వే నిర్వహించి ఇళ్ల యజమానులకు చట్టబద్ధమైన యాజమాన్య పత్రాలు (ఆస్తి కార్డులు) అందజేయడం జరుగుతుందన్నారు. డ్రోన్ టెక్నాలజీను ఉపయోగించి భూమిని మ్యాప్‌చేసి ఆస్తి సరిహద్దులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఆస్తి కార్డుల ఆధారంగా రుణాలు పొందడానికి సులభతరం చేయడం, ఆస్తులను తనఖా పెట్టుకోవడానికి వీలు కల్పించడం ఈ సర్వే యొక్క ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి యస్.మహమ్మద్ రఫీ, యంపీటీసీ సభ్యుడు జి.వన్నూరుసాబ్, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థుల ఎంపిక

## - ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

అగళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శనివారం జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో 254 ప్రాజెక్టులను ప్రదర్శించారు. అందులో జడ్పి హెచ్ఎస్ ఇరిగేపల్లి స్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ ఎంపికయ్యారు. నవ్య, దీపు, మంజుశ్రీ వీరు 9వ తరగతి చదువుతున్నారు. వీరు ప్రాజెక్టులు తయారు చేయడానికి గైడు టీచర్ చంద్రకళ దేవి, ప్రధానోపాధ్యాయులు సహకరించారు. ఎర్త్ అండ్ హై జెనిస్ అనే ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టును ఉత్తంగా ప్రదర్శించడంతో ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల ఎంఈఓలు కృష్ణమూర్తిరాజు, చంద్రశేఖర్‌నాయుడు, ఉపాధ్యాయులు అభినందించడంతోపాటు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు ఆయకట్టుకు నీరు

గుమ్మఘట్ట డిసెంబర్ 20 ప్రభాతవార్త

నేడు గుమ్మఘట్ట మండలం బిటి ప్రాజెక్ట్ రిజర్వాయర్ ఎడమ కుడి కాలువ తూములు ఎత్తి నీటిని ఆయకట్టుకు విడుదల చేయు కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొంటున్నారు కావున ఈకార్యక్రమంలో బిటి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు, మండల నాయకులు,తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, అనుబంధ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# జీవామృతం వాడకం వల్ల పంటలు అధిక దిగుబడి

## -వానవోలులో ప్రకృతి వ్యవసాయ పంటల పరిశీలన

గోరంట్ల, డిసెంబర్ 20 ప్రభాతవార్త



జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం వ రియ ు సత్యసాయి జిల్లా ప్రకృతి వ్యవసాయ సిటి అండ్ ఐడి పిఎం లక్ష్మణ్‌నాయక్ ఆదేశాల మేరకు శనివారం మాస్టర్ ట్రైనింగ్ ఎన్ ఎ ఎ మల్లికార్జున గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించే మోడల్స్‌ను విజిట్ చేయడం జరిగింది. అలాగే మునెప్ప అనే రైతుకు 200 కిలోల ఘన జీవామృతం తయారు చేయించి వాటి వలన ఉపయోగాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వానవోలు ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జ్ నరసింహమూర్తి, డీలర్ రాఘవనాయుడు, ఎన్.ఎఫ్.ఐ సైదావలి, ఐ.సి.ర్.పిలు, ట్రైనీ ఐ.సి.ర్.పిలు, రైతులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో పోలియో దూరం

గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ర్యాలీ చేస్తున్న దృశ్యం

చిన్నారుల పాలిట ప్రాణాంతకంగా మారిన పోలియో దూరం చేసేందుకు ప్రతి చిన్నారికి రెండు చుక్కలు పోలియో వ్యాక్సిన్ వేయాలని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ దేవేంద్ర నాయక్‌లు పిలుపునిచ్చారు. శనివారం పోలియో పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో 40 రూట్లు ఏర్పాటు చేశామన్నారు. 2992 బూతులలో చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తామని ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు. అందుబాటులో లేని వారికి ఇంటింటా సర్వే నిర్వహించి చుక్కలు వేయిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

## -ఎంపిడిఓ ప్రభాకర్

గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

నేటి సమాజంలో ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపిడిఓ ప్రభాకర్ పేర్కొన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పరిశుభ్రత పట్ల పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రాజేశ్వరి, కార్యదర్శి ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలు తనిఖీ

గుత్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



జెడి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్, మరియు జిల్లా పరిషత్ కోట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలను శనివారం జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలన్నారు. అదేవిధంగా 75 రోజుల ప్రణాళిక ముగిసే లోగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రవినాయక్, మనోహర్‌లు పాల్గొన్నారు.

# కాలభైరవుని సన్నిధిలో వైభవంగా అమావాస్యపూజలు

ధర్మవరంటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త



కాలభైరవునికి పూజలుచేస్తున్న అర్చకులు ధనుంజయ ఆచారి

పట్టణంలోని స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆమావాస్య గడియల్లో పూజారి ధనుంజయ ఆచారీ దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంబించారు. ధర్మవరం నుంచే కాకుండా వివిధప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజల్లోఖిపాల్గొన్నారు. గుమ్మడికాయలపై దీపాలు వెలిగించి భైరవునికి పూజలు చేశారు. అమావాస్య అనంతరం కంకణధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వద్ద పూజించిన గుమ్మడికాయలను, కొబ్బరికాయలను, కంకణాలను భక్తులకు అందజేశారు. అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# నేడు మాజీ సీఎం జన్మదిన వేడుకలు జయప్రదం చేయండి

గుమ్మఘట్ట డిసెంబర్ 20 ప్రభాతవార్త



వైకాపా మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంత్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని మరియు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు అదే విధంగా జన్మదిన వేడుకలకు సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం లోని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని మరియు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులందరినీ పిలుపునిచ్చారు.

